## జీ.జీ. కళాశాల పార్ట్ టైం అటెండర్ ఉద్యోగిని మృతికి సంతాపం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :జీ.జీ. కళాశాలలో పార్ట్ టైం అటెండర్ ఉద్యోగినిగా పనిచేస్తున్న పెద్దసాయి సుజాత గుండెపోటుతో అకాల మరణం చెందింది. బుధవారం కళాశాలలో ఆమె మృతికి సంతాప సభను నిర్వహించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగరత్నం, ఏ.వో.రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దుబ్బలోని ఆదర్శనగర్ కు చెందిన పెద్దసాయి సుజాత కళాశాలలో సుమారు 15 సంవత్సరాల నుండి పార్ట్ టైం అటెండర్ ఉద్యోగినిగా పనిచేస్తున్నదని, క్రమశిక్షణ గల సుంంజాత అకాల మరణం చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మహిళలు, చిన్నారులకు అండగా జిల్లా భరోసా కేంద్రం

### సత్వర వైద్య, న్యాయ, మానసిక సహాయ సేవలు ఒకే వేదికపై అందేలా సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

కామారెడ్డి, బతుకమ్మ :మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాసం కల్పించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సంయుక్తంగా కామారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ బాదితులకు అందు తున్న సేవలు, నమోదైన కేసుల పురోగతి, వివిద శాఖల మధ్య సమన్వయం, పునరావాస చర్యలు, కౌన్సిలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు తదితర అంశాలపై భరోసా కోఆర్డినేటర్, దరేసా కేంద్ర సిబ్బంది తో సమగ్ర సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐరోపా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితురా లికి ఒకే వేదికపై వేగవంతమైన నాణ్యమైన సేవలు అందించడం మనందరి బాధ్యతని, వైద్య, న్యాయ, పోలీసు మహిళా, శిశు సంక్షేమ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవా లన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితురాలితో సిబ్బంది అత్యంత సానుభూతితో, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. వైద్య సేవలు, మానసిక కౌన్సెలింగ్, ఉచిత న్యాయ సహాయం, పోలీసు సహాయం, పునరావాస సేవలు ఎలాంటి ఆలస్యం లేకుండా సమన్వయంతో అందించాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా, నాణ్యంతో పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కేసులో బాధితుల వ్యక్తిగత వివరాల గోప్యతను అత్యంత ప్రాధాన్యతగా భావించి కచ్చితంగా పరిరక్షించాలన్నారు. బాధితుల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా భరోసా కేంద్రం సేవలు మరింత సమర్థవంతంగా ఉండాలని సూచిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భరోసా కేంద్రంలోని కౌన్సెలింగ్ గదులు, లీగల్ సెల్, మెడికల్ ఎయిడ్ విభాగం, రికార్డు నిర్వహణ విధానం, బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం కోఆర్డినేటర్ కవిత, భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## ఫరిద్ పేట్సర్పంచ్ నర్సింహరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వార్డు సభ్యులు

### రూ.4లక్షల అవినీతికి పాల్పడ్డారని పంచాయతీ కార్యాలయం ముందు నిరసన

### సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయాలనిడిమాండ్

కామారెడ్డి, బతుకమ్మ:పరిధ్పేట గ్రామసర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు వార్డు మెంబర్స్, ప్రజలు.కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పరిధ్ పేట గ్రామంలో సర్పంచ్ జీడిపల్లినరసింహారెడ్డి ఒకే పనికి రెండుసార్లు బిల్లులు డ్రా చేసి 4 లక్షల అవినీతికిపాల్పడ్డారని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు వార్డు మెంబర్ గ్రామ కొంతమంది ప్రజలుసర్పంచ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీపక్ వార్డు సభ్యులు నర్సింలు , రమాదేవిమాట్లాడుతూ పరిధి పేట గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి 4 లక్షల రూపాయలుఅవినీతికి పాల్పడ్డ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి నీ వెంటనే సస్పెండ్ చేసి అతనిచెక్



పవర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అవసరమైతే అతని పదవిని వెంటనే రద్దు చేసిపరిద్ పేట  గ్రామంలో మళ్లీ సర్పంచ్ఎలక్షన్ పెట్టాలని  అధికారులను జిల్లాకలెక్టర్ ను కోరారు. సర్పంచ్ అవినీతికి సహకరించిన



అధికారుల పైన కూడావెంటనే చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్చేస్తున్నామన్నారు. ఇలాంటి అవినీతికి పాల్పడుతున్న గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డిపైన చర్యలు తీసుకోకపోతే గ్రామ ప్రజలు తిరగబడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు బందోబస్తు చర్యలు చేపట్టాలి

### బోధన్ డివిజన్‌లో నేరాల నియంత్రణపై పోలీస్ కమిషనర్ సమీక్ష

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :రాబోయే పండుగల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్‌లో బుధవారం పెండింగ్ కేసుల పురోగతిపై బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు, ఇతర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పండుగల సమయంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, 24 గంటల పాటు వాహనాల తనిఖీలు నిర్వహిం చాలని సూచించారు. తనిఖీల్లో సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారాలకు సంబంధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, బెయిల్‌పై విడుదలైన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న బోధన్ సబ్‌డివిజన్‌లో అంతర్రాష్ట్ర నిఘా వ్యవస్థను బలోపేతం చేసి, పొరుగు రాష్ట్ర




పోలీసులతో సమన్వయం పెంచాలని కమిషనర్ సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంటూ, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆన్‌లైన్ మోసాల బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పేకాట, గుట్కా, ఇసుకతో పాటు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని కమిషనర్ తెలిపారు. స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహ



ణ, సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవేలను కలిపే లింకు రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రోడ్లకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడం, రోడ్డు ఇంజినీరింగ్ లోపాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సరిచేయాలని తెలిపారు. అదే విధంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజల్లో రోడ్డు భద్రతా నిబంధనలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఏసీపీ గురునాయుడు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆర్. అంజయ్యతో పాటు బోధన్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణకు చెందిన నీటి హక్కుల పరి రక్షణకు చర్యలు తీసుకోవాలి

### ఆర్డీఎస్ ప్రాజెక్టు వద్ద బీఆర్ఎస్ ప్రతినిధి బృందం పర్యటన

పాలమూరు, బతుకమ్మ:తెలంగాణకు చెందిన నీటి హక్కుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం బుధవారం ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీమ్) ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించింది. ప్రతినిధి బృందంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డా. సి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామి రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, పట్నం నరేందర్ రెడ్డి, జైపాల్ యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆంజనేయులు గౌడ్, పార్టీ నాయకులు డా. కురువ విజయ్ కుమార్, హనుమంతు నాయుడు, మహిపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న చిక్కాల పర్వి, కురిడి, చిక్కమంచాల ప్రాజెక్టులు, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ రైట్ కెనాల్ వంటి ప్రాజెక్టుల వల్ల తెలంగాణ నీటి వాటాపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆరోపించారు. అలాగే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న సమావేశంలో తెలంగాణ ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా కాపాడలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. పాలమూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్డీఎస్



నీటి సమస్యపై స్పందించాలని వారు కోరారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చేపడుతున్నట్లు పేర్కొన్న ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, వాటిని నిలిపివేయడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ అంశంపై వెంటనే కెఆర్ఎంబి, సిడబ్ల్యూసి, కేంద్ర జలశక్తి శాఖలకు అధికారిక ఫిర్యాదు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో లక్ష మంది రైతులతో కలిసి ఆర్డీఎస్ ప్రాజెక్టు వద్ద భారీ ఆందోళన చేపడతామనీ పార్టీ నాయకులు హెచ్చరించారు.